
# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# యెహోషువ గ్రంథము

# విశ్వాస పాఠములు

## నాల్గవ త్రిమాసం-2025



**అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2025**


గ్రంథకర్త

**బర్నా మగయరోశి**

అనువాదం

**చింతా ప్రకాష్**

# విషయ సూచిక


1. విజయ రహస్యము........................................ సెప్టెంబరు 27 - అక్టోబరు 3

2. కృపను బట్టి ఆశ్చర్యము నొందెను .............................. అక్టోబరు 4-10

3. కృప యొక్క జ్ఞాపిక చిహ్నములు............................... అక్టోబరు 11-17

4. అన్ని సంఘర్షణల వెనుక వున్న సంఘర్షణ .................... అక్టోబరు 18-24

5. దేవుడు నీ కొరకు యుద్ధము చేయును ........................ అక్టోబరు 25-31

6. లోపల శత్రువు ................................................................ నవంబరు 1-7

7. అంతిమ నమ్మకం : ఒక యుద్ధ భూమిలో ఆరాధన............. నవంబరు 8-14

8. విశ్వాసవీరులు : యెహోషువ మరియు కాలేబు ....................... నవంబరు 15-21

9. వాగ్దానములకు వారసులు -

బందీలైయుండి నిరీక్షణ గలవారు ........................... నవంబరు 22-28

10. యదార్ధవంతుడైన యెహోషువ .................. నవంబరు 29-డిశంబరు 5

11. వాగ్దాన దేశములో జీవించుట .........................................డిశంబరు 6-12

12. దేవుడు నమ్మతగినవాడు ..........................................  డిశంబరు 13-19

13. నేడు కోరుకొనుడి ........................................................డిశంబరు 20-26

## సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | క్లిఫర్డు ఆర్.గోల్డు స్టెయిన్ |
| సహాయ సంపాదకుడు | : | సొరయ స్కిడవలర్ |
| సహా సంపాదకుడు | : | షారోన్ థామస్ క్రూస్ |
| ప్రచురణకర్త | : | లియో అలెగ్జాండర్ గ్రీవ్ |
| కళ మరియు కూర్పు | : | లార్స్ జెస్టినన్ |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | మిగుఎల్‌వాల్డినియా |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | డ్వెయిన్ ఎస్ మాండ్ |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.

సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరపున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

ఫోన్ : 040-23200079, 23201832

డి.టి.పి, ముద్రణ :

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయ ములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ..................................................... పాస్టరు ..........................................

## ఉపోద్ఘాతం :

## యెహోషువ గ్రంథము : రెండవసారి అవకాశములు

యెహోషువ మోషేనుండి ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమిలోనికి నడిపించవలసిన బాధ్యతతో కూడిన నాయకత్వమును స్వీకరించిన తరువాత సంభవించిన సంఘటనల యొక్క సంక్షిప్త వివరములను యెహోషువ గ్రంథము వివరించుచున్నది. ఇశ్రాయేలీయులు వాగ్దానభూమిలోనికి ప్రవేశించిన వృత్తాంతముతో అది ఆరంభించి వారు ఆ దేశములో ఏవిధముగా స్థిరపడ్డారో అనే అంశములను వివరిస్తూ ఆ గ్రంథము యొక్క ముగింపునకు వచ్చును.

యెహోషువ ఎన్నో కఠినమైన విషయాలను అనగా మోషే తన నాయకత్వము ఎక్కడ విడిచి పెట్టాడో అక్కడ నుండి యెహోషువ ఆరంభించవలసి వచ్చినందున, ఊహించని అనేక సవాళ్ళు అతనికి ఎదురైనవి. ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు అరణ్యములో సంచరించినప్పటికి, మోషే తన నాయకత్వము క్రింద వారిని ఎన్నో సంవత్సరాల క్రితం ఇశ్రాయేలీయుల పితరులకు వాగ్దానము చేయబడిన వాగ్దాన దేశములోనికి నడిపించలేకపోయెను. గనుక ఇప్పుడు ఆ బాధ్యత యెహోషువ మీదికి వచ్చెను. దేవుడు వాగ్దానము చేసినట్లు ఇశ్రాయేలీయులు యోర్దానును దాటి కనాను దేశములోనికి నడిపించవలసిన కర్తవ్యము యెహోషువ నాయకత్వము మీద ఆధారపడియున్నది.

యెహోవ సేవకుడైన మోషే మృతి చెందిన తరువాత యెహోషువకు దేవుడు ఈలాగు సెలవిచ్చెను. "కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యోర్దాను నది దాటి నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్ళుడి" (యెహోషువ 1:2)

ఈ వృత్తాంతమంతటికి ప్రాముఖ్యమైన అంశము యెహోషువాకు దేవుడు చెప్పిన మాటలలో ఉన్నది. "యావేహ్ (యెహోవా దేవుడు) ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశములోనికి వారు ప్రవేశించవలెను.

అవును యెహోషువ ఆ కార్యమును అనగా ఇశ్రాయేలీయులను యోర్దాను నదిని దాటించి కానాను దేశములోనికి తనంతట తానుగా వారిని నడిపించుటలేదు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమిలోనికి నడిపించుటనే కార్యమును యెహోవా దేవుని శక్తితో ఆయన నడుపుదల క్రింద యెహోషువ చేయుచున్నాడు. వాగ్దాన భూమిలోనికి ప్రవేశించుచున్న వారి కన్నా ముందు తరము వారిని ఎవరు అంత కాలము నడిపించియున్నారు. వారు దేవునితో చేసిన నిబంధనను గైకొనియున్న యెడల ఆ తరమువారే వాగ్దాన భూమిలోనికి ప్రవేశించి యుండేవారు కదా! అయితే ఆ తరము వారు గైకొందుమని వాగ్దానము చేసిన నిబంధనను గైకొననందున, వారి క్రియల ప్రతిఫలమును అనుభవించవలసివచ్చెను.

వాస్తవమునకు గతించిన 40 సం॥లు ఇశ్రాయేలీయులు నిబంధనకు వ్యతిరేకముగా ఉన్న సంఘటనలను ఎదుర్కొనవలసి వచ్చెను. వారు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుట వలన ఆ తరములోని వయోజనులందరు యుక్త వయసులోను, అంతకుమించిన వయస్సు వారు అనేక ఆశ్చర్యకరమైన, అద్భుతకార్యములను వారి మహా నిర్గమము సమయములో కనులార చూచి అనుభవించిన తరువాత కూడా దేవునికి విరోధముగా తిరుగుబాటు చేయుట వలన కాలేబు మరియు యెహోషువ తప్ప అందరూ అరణ్యములోనే నశించిరి. మోషే వ్రాసిన 5 పుస్తకాలలో 4 పుస్తకాలు ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించిన కాలములో ఏమిసంభవించిందో అదే విషయాలను వివరించాడు. యెహోషువ నాయకత్వము క్రింద రెండవ తరానికి చెందిన ప్రజలు దేవుడు

అనుగ్రహించుచున్న వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనేటపుడు ఎదురైన సవాళ్ళను ఎదుర్కొనుటకు సంసిద్ధులైయున్నారు.

"మరియు మోషే యెహోషువాను పిలిచి – నీవు నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. యెహోవా ఈ ప్రజలకిచ్చుటకు వారి పితరులతో ప్రమాణము చేసిన దేశమునకు నీవు వీరితో కూడ పోయి దానిని వారికి స్వాధీనపరచవలెను. నీ ముందర నడుచువాడు ఆయన నీకు తోడైయుండును. ఆయన నిన్ను ఎడబాయడు భయపడకుము. విస్మయమొందకుమని ఇశ్రాయేలీయులందరి యెదుట అతనితో చెప్పెను" (ద్వితియోప 31:7,8).

దేవుడు ఇశ్రాయేలీయుల యొక్క పితరులకు, మోషేకు చేసిన వాగ్దానములు నెరవేరే సమయము ఆసన్నమగుచున్నది, అందరిలోను ఏవేవో ఆశ్చర్యకరమైన తలంపులు మరియు ఉత్సాహము నిండియున్నది. ఒక స్వదేశము అందులో నివసించుటకు నివాసములు ఎంతో కాలము నుండి లేనట్టి జనాంగమునకు నూతన ఆరంభము చోటు చేసుకొననైయున్నది. బానిసత్వము నుండి ఇశ్రాయేలీయులను వెలుపలికి రప్పించి, స్వతంత్రులనుగా చేసే విషయములో దేవుడు తన వాగ్దానమును నెరవేర్చుకొనెను. ఆయన యొక్క విశ్వాస్యతను నిరూపించుకొనెను. దేవుడు చేసిన వాగ్దానములను నెరవేర్చనైయున్నాడనే నమ్మకము వారిలో కలిగించెను.

ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశములోనికి ప్రవేశించుట, జయించుట, ఆ దేశమును ఇశ్రాయేలీయుల గోత్రములు విభజించుకొని దానిలో జీవించుటకు అనుకూలమైన అన్ని విషయాలు యెహోషువ గ్రంథములో వ్రాయబడెను గనుక దేవుడు అబ్రహాముకు చేసిన వాగ్దానము నెరవేరియుందని, దేవుని యొక్క విశ్వాస్యతను గ్రహించవచ్చునని ఈ గ్రంథము ద్వారా దేవుని యొక్క నిబంధన వాగ్దానముల నెరవేర్పును మనము చూడగలము. (యెహోషువ 21:43–45). ఆంద్రూస్ బైబిలు వ్యాఖ్యానము (ఆంద్రూస్ విశ్వవిద్యాలయ ప్రెస్ 2020) పుట 365.

3 వేల సం॥లకు పూర్వము వ్రాయబడిన యెహోషువ గ్రంథము వ్రాయబడినప్పటికి, నేటి ప్రపంచము యొక్క పరిస్థితులు అప్పటికి, ఇప్పటికి తేడాగా ఉన్నట్లు కనిపించుట లేదు. యెహోషువా ఎదుర్కొనిన ఆధ్యాత్మిక సవాళ్ళు వంటివే నేడు కూడా ఎదుర్కొనవలసి యున్నది. మనము ఎదుర్కొనే సవాళ్ళు వేరే విధంగా ఉండవచ్చునేమో గాని సవాళ్ళు ఎదుర్కొనుట మాత్రము తప్పనిసరియైయుంది. ఆ సవాళ్ళలో కొన్ని ఏవిధముగానైనా ఉండవచ్చును. అవి ఆధ్యాత్మిక పరమైయుండవచ్చును. అవి మన సంరక్షణ విషయములోను, విశ్వాసము విషయములోను దేవుడు తన ప్రజలకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చే విషయములోను వేరుగా ఉండవచ్చు. దేవుని వాగ్దానములను మన జీవితాలలో కూడా పొందుకొనుటకు మనలో విశ్వాసమును కలిగించుటకు యెహోషువ యొక్క జీవిత మాదిరి మనలను ఆత్మీయముగా ప్రేరేపించును గాక. దేవుని యొక్క శక్తితో మన ప్రయత్నములలోను విజయము సాధించునట్లు యెహోషువా గ్రంథ అధ్యయనము మనకు తోడ్పడునుగాక.

ఈ సబ్బాతుబడి పాఠముల గ్రంథకర్తయైన బర్నా మగ్యా రోసి ఇంటర్ యూరోపియన్ డివిజను కార్యదర్శిగాను, ఆ డివిజను యొక్క బైబిలు రిసర్చి కమిటీకి అధ్యక్షుడుగాను పనిచేయుచున్నాడు. సెవెంతు డే ఎడ్వంటిస్టు సంఘమునకు పాదిరిగా తన పనిని ఆరంభించి, అంచెలంచెలుగా ఎదుగుచూ, దక్షిణ ట్రాన్సిల్ వేనియాకాన్ఫరెన్సుకు డిపార్టు మెంటు డైరెక్టరుగా, రుమేనియాలో పనిచేసిన అనుభవమున్న వ్యక్తి ఈయన. రుమేనియాలో ఉన్న ఎడ్వంటిస్టు విశ్వవిద్యాలయమునకు అధ్యక్షులుగాను, వేదాంత శాస్త్ర అధ్యక్షుడుగాను పనిచేయుచున్నాడు.

1వ పాఠం సెప్టెంబరు 27-అక్టోబరు 3

# విజయ రహస్యము

**సబ్బాతు మధ్యాహ్నము** **సెప్టెంబరు 27**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : ద్వితియో 18:15-22, యెహోషువ 1; హెబ్రీ 6:17,18; ఎఫెసి 6:10-18; కీర్తన 1:1-3; రోమా 3:31.**

**కంఠతవచనం: "అయితే నీవు నిబ్బరము గలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగానుండి, నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దాని నుండి కుడికి గాని, ఎడమకు గాని తొలగకూడదు". (యెహోషువ 1:7)**

బోస్టన్‌లో ఉన్న ఫిల్ హార్మోనిక్ పాట కచేరి బృందమునకు సంగీత దర్శకుడుగా వ్యవహరించుచున్న బెంజమిన్ జందర్ ఒక సంగీత బోధన తరగతిలో విద్యార్థులకు కొన్ని మెలకువలను వివరించుచున్నాడు. సంగీతమును నేర్చుకొనుచున్న విద్యార్థుల యొక్క ప్రతిభను అంచనా వేసే మూల్యాంకనము జరుగుచుండగా ఆ విద్యార్ధులలో ఉన్న వ్యాకులతను అతడు గుర్తించాడు. ఆందోళనగా ఉన్న విద్యార్థులలో కొంత ఉత్సాహాన్ని నింపుటకు, వారిలో ఉన్న తలాంతులనంతటిని వెలుగులోనికి తెచ్చుటకు ఆ సంగీత విద్వాంసుడు, ఆ తరగతి సమావేశమైన మొదటి దినముననే ప్రోత్సాహకరమైన ప్రకటన చేస్తు "మీలో ప్రతివారు 'ఎ' గ్రేడు ఫలితమును పొందుకొనబోవుచున్నారు. అయితే ఇక మీరు 'ఎ' గ్రేడు సంపాదించుచుకున్న వారిలా ప్రవర్తించుట కాదు గాని, ఆ 'ఎ' గ్రేడు సంపాదించుకునే సామర్థ్యము మీలో ఉందని గుర్తించి, దానిని సాధించే దిశగా సంగీతములో జీవించండి అని చెప్పెను. ఆ సంగీత దర్శకుడు తన సలహాలను కొనసాగిస్తూ.. ఆ 'ఎ' గ్రేడును పొందుటకు మీరు ఏవిధముగా అర్హులో ఒక ఉత్తరము రూపములో మీ తరగతి ప్రారంభించబడిన రెండు వారముల తరువాత వ్రాయవలసి యున్నది. మీరు ఆ లేఖను సెమిస్టరు ఆఖరు పనిదినమున వ్రాసినట్లుగా ఆనాటి తేదీని వ్రాయవలెను. అనగా అంతిమమున వ్రాయవలసిన విషయాన్ని ముందే వ్రాసి దానిని చేరుకొనుటకు వారి ప్రయత్నం ఉండాలి. ఆవిద్యార్థులు ఎందుకు 'ఎ' గ్రేడుకు అర్హులో వారు వ్రాసిన లేఖ వివరించెను.

యెహోషువ గ్రంథము నూతనముగా ఇశ్రాయేలీయులు స్వాధీనము చేసుకొనగలిగే అవకాశములను గూర్చి ఎక్కువగా వివరిస్తుంది. మోషే ఇశ్రాయేలీయులతో గడిపిన 40 సం॥ల చరిత్ర గతించిన లేక భూతకాలమునకు చెందినదిగా మిగిలిపోయెను. ఐగుప్తు నుండి ఆరంభమైన ఆ మహా నిర్గమము అరణ్యములో కొనసాగుతూ అరణ్యములోనే సంచారము చేయుచు తిరుగుబాటు మరియు మూర్ఖతతో కూడిన దుఃఖకరమైన సంభవములతో

ముగిసినది. ఇప్పుడు నూతన తరము దేవునికి ఎల్లప్పుడు విధేయత కల్గి యుండాలనే సంకల్పము కలిగిన వారై వాగ్దాన దేశములోనికి ప్రవేశించుటకు సంసిద్ధులైయున్నారు. అక్కడ వారు ఊహించుకొనినట్లు జీవించుటకు కాదు గాని, అక్కడున్న అవకాశములలో జీవించుటకు సిద్ధపడియున్నారు.

ఇశ్రాయేలీయుల జీవితములో ఏవిధంగా దేవుడు నూతన అధ్యయాన్ని తెరచెనో అదేవిధముగా మన జీవితాల్లో కూడా జరుగునట్లు దేవుడు సమర్ధుడైయున్నాడు. అందుచేత రండి కలిసి ఈ పాఠములను చదువుదాము.

–అక్టోబరు 4, సబ్బాతు దినమున ఈవారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 28**

## ఒక క్రొత్త మోషే

**ద్వితియోపదేశ 18:15–22 మరియు యెహోషువాను 1:1–9 చదువుడి. మోషే యొక్క మరణము తరువాత ఏమి సంభవించనైయున్నదో అనే విషయాన్ని ఒక వాగ్దానము ద్వారా యెహోషువ గ్రంథము ఆరంభించబడుటలో ఉన్న ప్రాధాన్యత ఏమిటి?**

........................................................................................................

మోషే మరణించినప్పటికి, దేవుడు యెహోషువ ఇశ్రాయేలీయులకు ఒక నూతన నాయకుడుగా నియమించెను. మోషే యెహోషువాల మధ్య కొన్ని సమానమైన విషయాలున్నవి. వారి పితరులకు దేవుడు వాగ్దానము చేసిన దేశములోనికి ఇశ్రాయేలీయులను నడిపించవలసిన బాధ్యతను వారిరువురికి అప్పగించెను. దేవుడు యెహోషువతో ఈవిధముగా చెప్పెను. "నేను మోషేతో చెప్పినట్లు వారు అడుగు పెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నాను" (యెహోషువ 1:3) మొదటగా మోషేకు దేవుడు అప్పగించిన పనిని యెహోషువ ముగించనైయున్నాడు. యెహోషువ నిజముగానే "ఒక క్రొత్త మోషే".

**నిర్గమ 33:11; సంఖ్యాకాండము 14:6,30,38; 27:18; 32:12; ద్వితియోప 1:38; ద్వితియోప 31:23; 34:9 చదువుడి. యెహోషువను గూర్చి ఈ వాక్యము ఏమి చెప్పుచున్నవి?**

........................................................................................................

ఈ దశలో దేవుడు మోషేను పోలినటువంటి ప్రవక్తను వారి మధ్య నిలువబెట్టెదనని వాగ్దానము చేసెను (ద్వితియోప 18:15) ఆ వాగ్దానము అప్పటికి నిజ రూపమును పొందలేదు గాని, అది తప్పనిసరిగా సాధ్యమయ్యే విషయమని అర్థమగుచున్నది. ఆ వాగ్దానము నెరవేరే సమయయము కూడా బహు దగ్గరలోనే ఉన్నట్లు కనిపించెను.

మోషే అప్పటికి మరణించినను యెహోషువ గ్రంథము యొక్క మొదటి అధ్యాయము

మోషే వృత్తాంతముతోనే నిండియున్నది. ఈ మొదటి అధ్యాయములో మోషే యొక్క పేరు 10 సార్లు ఉదాహరించబడెను. యెహోషువ యొక్క పేరు 4సార్లు మాత్రమే పేర్కొనబడెను.

మోషే యెహోవా సేవకుడుగా పిలువబడెను. అయితే యెహోషువ 'మోషే పరిచారకుడని' పేర్కొనబడెను (యెహోషువ 1:1) యెహోషువ "యెహోవ సేవకుడని పిలుచుకొనుటకు తన జీవిత కాలమంతయు నమ్మకమైన పరిచర్య చేయుట మరియు దేవునికి విధేయత చూపుట వలన సాధ్యమైనది (యెహోషువ 24:29).

యెహోషువ మొదటి అధ్యాయము ఇశ్రాయేలీయుల యొక్క ఇద్దరు నాయకుల మధ్య సంభవించిన మార్పునకు చెందినదైనప్పటికి, దాని సారాశమంతయు కూడా యెహోవా దేవుని యొక్క స్వభావము, ఆయన తన ప్రజల యెడల చేసిన వాగ్దానమును నెరవేర్చుటకు చేసిన సూచనలకే ఎక్కువ ప్రాధాన్యత ఆ మొదటి అధ్యాయములో కనిపించుచున్నది. దీనిని బట్టి ఇశ్రాయేలీయుల యొక్క నిజమైన నాయకుడు ఎవరైయున్నారనే ప్రశ్నకు జవాబు అందులోనే ఉన్నది.

**యుగయుగాల నుండి దేవుడు తన ప్రజలను నడిపించమనే బాధ్యతను అప్పగించుటకు స్త్రీ, పురుషులను పిలుచుచునే యున్నాడు. క్రైస్తవ సంఘమునకు కనిపించని నిజమైన నాయకుడు ఎవరైయున్నారని గుర్తు చేసుకొనుట ఎందువలన చాలా ప్రాముఖ్యమైన విషయము?**

**సోమవారం** **సెప్టెంబరు 29**

## దాటిపోవుడి! స్వాధీనపరచుకొనుడి! విభజించుడి! సేవించుడి!

**యెహోషువ 1 చదువుడి. ఈ గ్రంథము యొక్క మొదటి అధ్యాయములో అమర్చబడియున్న సంగతులను గూర్చి ఏమి నేర్చుకొనగలము?**

యెహోషువ గ్రంథమంతటికి మొదటి అధ్యాయము ఉపోద్ఘాతముగా పరిగణించవచ్చును. గ్రంథములో ఉన్న 4 ప్రధాన విభాగములనుద్దేశించి వరుస క్రమములో చేయబడిన 4 ఉపన్యాసములను మొదటి అధ్యాయము కలిగియున్నది. దాటిపోవుట (యెహోషువ 1:2-9); జయించుట (యెహోషువ 1:10,11) భూమిని విభజించుట (యెహోషువ 1:12-15) దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపుచు ఆయనను సేవించుట (యెహోషువ 1:16-18).

దేవుడు చేయాలని తలపెట్టిన క్రియల యొక్క ఆరంభములను వరుసక్రమములో చూపించిన పుస్తకముగా యెహోషువ గ్రంథమును చూడవచ్చును. దేవుడు ఇశ్రాయేలీయులకు చేయాలని తలపెట్టిన ప్రతి క్రియ విషయములో దానికి సంబంధించిన ప్రత్యేకమైన పనిని గూర్చి దేవుడు యెహోషువతో మాట్లాడి, ఉదాహరణకు కానానును జయించి దానిని లోబరచుకొనే విషయములోను, ఇతర విషయాలలోను యెహోషువ అనుసరించవలసిన విధివిధానాలను దేవుడతనికి వివరించెను. ఇదే విషయాన్ని ఆ గ్రంథము యొక్క ముగింపు దశలో బయలుపర్చబడినది.

చివరిగా కానాను దేశమును ఆక్రమించుకోవాలని దేవుడు చేసిన వాగ్దానము నెరవేరినది. అప్పటి నుండి ఆ భూభాగమును ఇశ్రాయేలీయులు వారి చేతులతో కాపాడుకొనవలసిన బాధ్యత వారికే ఇవ్వబడెను. అయితే అది ఇశ్రాయేలీయుల శక్తియుక్తుల వలన సాధ్యమయ్యే పని కాదు గాని, ఎల్లప్పుడు దేవుని యెడల వారు నిజమైన విశ్వాసమును ప్రదర్శిస్తూ ఆయనకు విధేయులై జీవించిన యెడల మాత్రమే ఆ దేశమును వారు కాపాడుకొనగలరు. లేనియెడల అనగా అట్టి విశ్వాసమును దేవుని యెడల కనుపరచనిచో నిరంతరము వారికి ప్రమాదము పొంచి యుంటుంది.

ఇశ్రాయేలీయుల యెడల దేవుడు చేస్తానని తలపెట్టిన కార్యములు మూడు క్రియాపదముల ద్వారా వివరించబడెను. "దాటిపోవుడి" "స్వాధీపరచుకొనుడి; విభజించు కొనుడి అటు తరువాత వీటిని సక్రమముగా నిర్వహించినపుడు "ఆయననుసేవించుడి" అని చెప్పెను.

యెహోషువ గ్రంథము 4 ప్రధాన భాగములుగా విభజింపబడెను. ప్రతి భాగము ఒక ప్రముఖమైన హెబ్రీ పదము యొక్క భావముతో వివరించబడెను **1.దాటి పోవుడి** (యెహోషువ 1:1-5:12) **2. స్వాధీనపరచుకొనుడి** (యెహోషువ 5:13-12:24) **3.విభజించుకొనుడి** (యెహోషువ 13:1-21:45) **4. సేవించుడి** (యెహోషువ 22:1-24:33)

ఆ విధముగా గ్రంథముయొక్క ప్రధాన వర్తమానము వివిధ భాగాల ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు చేయాలనుకున్న కార్యాలు మనుష్యుల వలన కాదు గాని దేవుడే చేసిన వాగ్దానమును నెరవేర్చెను. వారు ఎంతవరకు చేయగలరో అంత వరకు పిలువబడితిరి. మిగిలినది దేవుడు పూర్తి చేసెను. అదే రీతిలో మన యెడల దేవుడు పనిచేయును. ఏమి చేయాలని దేవుడు ఆజ్ఞాపించునో దానిని విధేయతతో చేయాలి. పరిశుద్ధ చరిత్ర అంతటిలో ఈ విధముగానే జరిగియున్నది.

**ప్రకటన 14:12 ప్రకారము కడవరి కాలమునకు చెందిన మనము ఏమి చేయుటకు పిలువబడితిమో విశ్వాసము ద్వారా చేయాలి. అపుడు విశ్వాసము మనలను విధేయతలోనికి నడిపించును.**

**మంగళవారం** **సెప్టెంబరు 30**

## వాగ్దానములకు వారసులు

యెహోషువ 1:2,3లో యెహోవా దేవుడు వాగ్దాన భూమిని ఇశ్రాయేలీయుల కిచ్చుచున్నట్లు తెల్పెను. ఇంకొక విధముగా చెప్పాలంటే దానిని అప్పటికే వారికి అనుగ్రహించినట్లు ఆయన చెప్పెను. దాని అర్థము ఏమిటి?

ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఆదేశము యెహోవా దేవుని యొద్ద నుండి వచ్చిన ఒక వరముగా భావించబడెను. యెహోషువ 1:2,3లో 'ఇచ్చుట' అనే క్రియాపదము మూడు

విధాలుగా ఉపయోగించబడెను. ఆ భూమిని వారసత్వముగా పొందినది అనే భావము రెండు ప్రధాన విషయాలుగా చూపించబడెను. మొదటి భాగము ప్రకారము ఆ భూమి వారికి ఇవ్వబడిన విధానము సూచించుచున్నది. యోర్దానును దాటిన వెంటనే ఎదురైన భూభాగములను మాత్రమే ఇశ్రాయేలీయులు ఆక్రమించుకున్నారు. అయితే వాగ్దానము చేయబడిన దేశములోని ఎక్కువ భూభాగమును వారు ఇంకను స్వాధీనములోనికి తీసుకొనవలసియున్నది.

యెహోషువ 1:3లో ఆ క్రియాపదము ఒక పరిపూర్ణ విధానములో ఉపయోగించబడెను. అనగా వాగ్దాన దేశములోని భూమి నంతటిని ఇశ్రాయేలీయులు అప్పటికే ఆక్రమించుకొనియున్నట్లు చెప్పబడెను. అటువంటి క్రియలకు దేవుడే కర్తయైనప్పుడు దానిని "పరిపూర్ణమైన ప్రవచనము" అని పిలువబడెను. తన వాక్యములో దేవుడు సూచించిన వాగ్దానములు తప్పనిసరిగా నెరవేరును అనే సత్యము అందులో భాగమైయుండును. అందుచేత ఏనాడైనను అది నెరవేరినట్లుగానే పరిగణింపబడుతుంది.

యెహోషువ 1:3లో కనిపించే "నీవు" మరియు "మీరు" అనే సర్వ నామములు ఒకటికంటె ఎక్కువ వస్తువులను లేక వ్యక్తులను గూర్చి తెలిపే బహువచనములు కాబట్టి అక్కడ ఇవ్వబడిన వాగ్దానము యెహోషువకు ఒక్కడికే కాకుండా, ఇశ్రాయేలు ప్రజలందరికిని ఇవ్వబడిన వాగ్దానమైయున్నది. మోషేకు ఇవ్వబడిన వాగ్దానము దేవుని యొక్క లక్ష్యము నెరవేరు వరకు కొనసాగుతూనే ఉంటుందని దాని భావమైయున్నది.

మరియు "కోల్" అనే మాట అనగా అందరు "ప్రతి ఒక్కరు" అనే మాటలు అనేకములు ఒకటవ అధ్యాయములో పేర్కొనబడెను. వ్యాపించగలిగే శక్తిని తెలియపర్చగలిగే నామ వాచకము సంపూర్ణతను లేక పరిపూర్ణముగా వాగ్దానము నెరవేర్చబడాలనే లక్ష్యము యెహోషువ ముందు ఉంచబడినట్లు కనిపించుచున్నది. దీని ప్రకారము దేవునికి, యెహోషువకు మరియు ఇశ్రాయేలు ప్రజలకు మధ్యన పరిపూర్ణమైన వరుసపంక్తి ఏర్పడవలసియున్నది. అప్పుడు మాత్రమే వాగ్దాన దేశములోనికి ప్రవేశించేటప్పుడు ఎదురయ్యే పోరాటములలో విజయము సాధ్యమవుతుందని దాని అర్థము.

**యెహోషువ 1:4-6 మరియు హెబ్రీ 6:17,18 చదువుడి. ఆ సమయములో వాగ్దాన దేశము ఒక వాగ్దానముగానే ఉన్నది. అయినప్పటికిని ఆ వాగ్దాన దేశమును వారి యొక్క వారసత్వమని దేవుడు పిలిచెను. దేవుని వాగ్దానములకు వారసులు అనగా అర్థమేమిటి?**

దేవుడు చేసిన వాగ్దానములో మంత్ర విద్యకు సంబంధించినదేమియులేదు. ఆ వాగ్దానములు వాటంతట అవే, వాటి సొంత విధానములో నెరవేర్పును సాధించుకొనలేవు. ఆ వాగ్దానములు వాస్తవముగా నిజమైనవిగా కనబడాలంటే అది దేవుని యొక్క సన్నిధిలో మాత్రమే సాధ్యమయ్యే విషయము. దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు : "నేను మీతో కూడా ఉంటాను" ఇశ్రాయేలీయుల యొక్క మనుగడకు దేవుని సన్నిధి తప్పనిసరియైయుంది.

అది లేనియెడల ఇశ్రాయేలీయులు కూడా అన్యజనులలో ఒకరుగానే ఉండెడివారు. వారికొక ప్రత్యేక గుర్తింపు గాని, దేవుని యొద్ద నుండి పిలుపుగాని లేక ప్రత్యేకమైన పరిచర్య గాని వారికి ఉండెడిది కాదు (నిర్గమ 33:12–16) యెహోషువ విజయము సాధించాలంటే అది యెహోవా దేవుని సన్నిధిపై మాత్రమే ఆధారపడి యుండెను.

ఆ విషయములో నేటికిని ఎటువంటి మార్పులేదు. అందువలననే నేడు మనకు మత్తయి 28:20లో యేసు యొక్క వాగ్దానము ఉన్నది.

**బుధవారం** **అక్టోబరు 1**

## బలవంతులై యుండుడి

**యెహోషువ 1:7–9 చదువుడి. దృఢముగాను, ధైర్యముగాను ఉండమని యెహోవా దేవుడు ఎందుకు రెండుసార్లు యెహోషువను హెచ్చరించెను?**

..............................................................................

యెహోషువ ముందుంచబడిన కార్యము పూర్తిగా అధిగమించలేని సవాళ్ళతో కూడినదై యున్నది. కనానీయుల పట్టణ ప్రాకారములను కూల్చి వేయుటకు సాధ్యపడనవిగా కనిపించుచున్నవి. కనాను దేశపు ప్రజలు యుద్ధము చేయుట కొరకు తర్ఫీదు పొందినవారు. ఆ పరిస్థితులకు విరుద్ధముగా ఇశ్రాయేలీయులు అతిసామాన్యమైన స్థిరనివాస స్థలము లేకుండా దేశ దేశములు తిరుగు తెగకు చెందినవారు.

యుద్ధములు చేసే పరిజ్ఞానము లేనటువంటివారు యుద్ధ పరికరములు లేనటువంటి వారు, బలమైన పట్టణ ప్రాకారములను ఏవిధముగా కూల్చి వేయగలరు? ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఐగుప్తు దేశము, యుద్ధ నైపుణ్యత కలిగియు కానాను దేశములోనికి వారు స్థిరముగా ప్రవేశించలేకపోయినారని చరిత్ర చెప్పుచున్నది.

అయితే నిబ్బరము కలిగి ధైర్యముగా ముందుకు చొచ్చుకొనిపోవుడని చెప్పిన సందర్భము కేవలము యుద్ధమునకు సంబంధించిన వ్యూహరచనకాక పోవచ్చును దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపించుచు విశ్వాసమును కాపాడుకొనుటకు కూడా అనగా 'యావెహ్'తో ఇశ్రాయేలీయులు చేసుకొనిన నిబంధనను గైకొనుటకు కూడా ధైర్యము మరియు దృఢమైన సంకల్పము అవసరమైయున్నది.

**ఎఫెసి 6:10–18 చదువుడి. నేడు మనము యుద్ధములలో పోరాటములు చేయనవసరము లేకపోయినను యెహోషువాకు ఇవ్వబడిన ప్రోత్సాహకరమైన మాటలను మన అనుదిన ఆధ్యాత్మిక పోరాటములలో ఎట్లు అన్వయించుకొనగలము?**

నేటి క్రైస్తవులకు క్రీస్తు అప్పగించిన పరిచర్య బాధ్యతలను నిర్వహించేటపుడు ఆనాడు యెహోషువ నాయకత్వములోని ఇశ్రాయేలు ఎదుర్కొనిన సవాళ్ళ వంటివే నేడును ఎదురవుచుండగా, అనగా, మనము పోరాడునది శరీరులతో కాదు గాని, ప్రధానులతోను,

అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోను, ఆకాశమండలమందున్న దుర్మాత్మల సమూహాలతోను పోరాడుచున్నాము. దేవుడు యెహోషువకు ఇచ్చిన హామీతో కూడిన వాగ్దానము వంటిదే నేటి క్రైస్తవ లోకమునకు క్రీస్తు యొక్క సన్నిధి వారి వెంట ఉండుననే హామీతో కూడిన వాగ్దానము ఇవ్వబడెను. "నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:20). యెహోవా దేవుని యొక్క సన్నిధి యెహోషువ వెంట వెళ్ళును అనే హామీ, అతనికున్న భయములను పారద్రోలినట్లు క్రీస్తు యొక్క సన్నిధి మన వెంట ఉండును అనే హామీని బట్టి నేడు మనలో ఉన్న అనుమానములను, ఆందోళనలను తరిమి వేయుటకు సరిపోతుంది.

ప్రభువు నందు మన పరిపూర్ణమైన నమ్మకమును ఉంచి, ఆయనను గూర్చి మనము పూర్తిగా తెలుసుకొని, ఆయన వాగ్దానములను మనము నమ్మే విషయములో ఎదురయ్యే సవాళ్ళను మనము అధిగమించవలెను. అందుచేతనే అన్నిటికన్నా మించి ప్రభువుతో మనకు వ్యక్తిగతమైన బాంధవ్యము కలిగియుండాలి.

**ఆనాడు యెహోషువ ఎదుర్కొనిన ప్రాముఖ్యమైన ప్రశ్నయే నేడు మనము కూడా ఎదుర్కొనుచున్నాము. ఈవిషయములో దేవుని వాక్యము చెప్పే విషయమునకు, అది మనకు అనుకూలముగా లేక పోయినను మనమెట్లు నమ్మకముగా ఉండగలము?**

గురువారం అక్టోబరు 2

## వర్ధిల్లుట మరియు విజయము సాధించుట

**యెహోషువ 1:7-9తో పాటు ఆదికాండము 24:40; యెషయా 53:10 మరియు కీర్తన 1:1-3 చదువుడి. ఈ వాక్యములను ఆధారము చేసుకొని వర్ధిల్లుట మరియు విజయము సాధించుట అనగా అర్థమేమిటి?**

'సకల్' తెలివిగా చేయగలుగుదువు" (యెహోషువ 1:8) అనే మాటలను 'నీవు వర్ధిల్లుదువు లేక అనేక విషయములలో విజయమును సాధించెదవు" అనే భావము కలిగియున్నది. అంతమాత్రమే కాకుండా "వివేకము గల ఆలోచనలు" లేక "తెలివిగ ప్రవర్తించుట" అనే అర్థము కూడా ఆ పదములో దాగియున్నది. దేవునికి భయపడి ఆయన వాక్యమునకు విధేయత చూపించినపుడు అవి నిన్ను వివేకముగల ఆలోచనలతో విజయమువైపు నిన్ను నడిపించుననే భావమును తరచుగా యోబు, సామెతలు మరియు కీర్తనలో పేర్కొనబడెను.

ఈవిధమైనటువంటి అంతరదృష్టితో ఆలోచించినప్పుడు విజయము అనగా కేవలం వస్తు సంపదతో వర్ధిల్లడమనే భావము మాత్రమే కాదు గాని సృష్టి క్రమములో దేవుడు ఏర్పాటు చేసి ఆయన ధర్మశాస్త్రములో పొందుపరచిన ఆధ్యాత్మిక విలువలు మరియు

నియమముల యొక్క పరస్పర సమ్మతి గల విజయము కూడా అందులో ఉన్నది.

ముఖ్యముగా దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపుచూ, విశ్వాసము ద్వారానే రక్షణ కలుగుననే దేవుని వాగ్దానమును నమ్మవలసియున్నాము. దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట మరియు క్రీస్తునందున్న విశ్వాసము ద్వారానే రక్షణ కలుగును అనే ఈ రెండు అంశములు ఒక దానికొకటి విరుద్ధమైనవి కాదు గాని అది రెండు కూడా ఒకే నాణెమునకు చెందిన రెండు వైపులుగా అవి సూచిస్తున్నవి.

**రోమా 3:31 చదువుడి. ధర్మశాస్త్రమునకును మరియు విశ్వాసమునకును మధ్య ఉన్న బాంధవ్యమును గూర్చి ఈ వాక్యము ఏమి సెలవిచ్చుచున్నది?**

మన పక్షమున యేసు చేసిన పాప పరిహారార్ధ బలియాగపు మరణము స్థానములో దేవుని యొక్క ధర్మశాస్త్రమునకు విధేయత చూపాలనే నియమమునకు వ్యతిరేకముగా మన విశ్వాసమును అందులో పాతి పెట్టాలనుకున్నట్లయితే ఒక అబద్దపు మరియు ప్రమాదకరమైన రెండు రంగులు కలిసిన విధానమువలె ఉండును. దేవుని ధర్మశాస్త్రము మరియు దేవుని కృప ఈ రెండూ ఎల్లప్పుడు కలిసే వెళ్ళును ధర్మశాస్త్రము యొక్క పాత్రను గూర్చి ఏదో బాహ్యముగా అర్ధము చేసుకొనుట వలన పదియాజ్ఞలు మరియు ఆయన కృపలను అది ఒక దానికొకటి వేరైనవని అర్ధము చేసుకొనుటకు వీలున్నది.

పాతనిబంధన గ్రంథకర్తలకు దేవుని ధర్మశాస్త్రము యెడల గొప్ప గౌరవమున్నది. “యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించెదను” (కీర్తన 1:2; కీర్తన 119:70,77,174) సరియైన దృక్పథముతో ధర్మశాస్త్రమును గైకొనిన యెడల అది ఒకని సొంత పాపపు స్వభావమును బయలుపరచును. (రోమా 7:7) క్రీస్తు యొక్క నీతి పాపియైన అతనికి అవసరమని చూపించును (గలతీ 3:24).

దేవుని ధర్మశాస్త్రమును గైకొనుటకు ఆయన కృప అవసరమని గుర్తించినా, మన పాపాలు కప్పి పుచ్చుటకు క్రీస్తు నీతి అవసరమని నీ సొంత అనుభవములో ఎట్లు గ్రహించితివి?

**శుక్రవారం** **అక్టోబరు 3**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలలోని ‘యోర్దాను దాటి పోవుట’ పుటలు 481, 482 మరియు ‘విమోచన వృత్తాంతము’ నుండి వాగ్దాన దేశములోనికి ప్రవేశించుట పుటలు 175 చదువుడి.

దేవుడు తాను ఇచ్చిన వాగ్దానములు మరియు హెచ్చరికలు నా కొరకే “దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను

అనుగ్రహించెను” (యోహాను 3:16) దేవుని వాక్యమునకు సంబంధించిన అనుభవములు నా అనుభవములైయున్నవి. ప్రార్థన మరియు వాగ్దానము ఆజ్ఞ మరియు హెచ్చరిక కొరకే ఇవ్వబడెను. స్వీకరించిన విశ్వాసము సత్య వాక్యములను జీర్ణించుకొని మానవ జీవితములో ఒక భాగముగా ఏర్పడి ప్రాణమునకు శక్తిని అనుగ్రహించును. ఆత్మలోనికి స్వీకరించబడిన దేవుని వాక్యము మన తలంపులకు ఒక రూపమును ఇచ్చి మన స్వభావము అభివృద్ధి చెందుటకు తోడ్పడును” –ఎలెన్ జి వైట్, యుగయుగముల ఆకాంక్ష పుటలు 390, 391.

“మంచి క్రియల ద్వారా ఒకడు తనంతట తానుగా యోగ్యునిగా చేసుకొనే అవకాశము పతనమైన మానవునికి లేదు. ఆవిధముగా యోగ్యతను సంపాదించుటకు ఎంత తరచుగా ఎంత నమ్మకముగా ఎంత దృఢముగా వారి మనస్సులను స్వాధీనపరచుకున్నప్పటికి రక్షణను సంపాదించుకొనలేరు. రక్షణ అనునది కేవలం యేసునందున్న విశ్వాసము ద్వారానే కలుగును”. –ఎలెన్ జి వైట్, విశ్వాసము మరియు క్రియలు, పుట 19.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. యెహోషువ యొక్క జీవితము ఎంత వేరుగా ఉన్నప్పటికి, అతని జీవితములోనుండి మనము నేర్చుకోగలిగే ఆధ్యాత్మిక సూత్రములు ఏమిటి? ఆయన జీవితములోని కొన్ని లక్షణాలను మన జీవితములోనికి ఏవిధముగా అన్వయించుకొనగలము? కొన్ని సాదృశ్యములను తీసుకునేటప్పుడు ఎందుచేత ఆ సందర్భమును మన మనస్సులో ఉంచుకొనవలెను?
2. దేవుని వాగ్దానములను మరియు ఆయన యెడల మనము చూపించవలసిన విధేయతకు మధ్య ఉన్న బాంధవ్యమును గూర్చి చర్చించుడి. ఈ బాంధవ్యములో ఒకదానినొకటి ఏవిధముగా సమర్థించుకొనును? ఇతరులకన్నా నేను మిన్న అనే ధోరణిలో మనము జీవిస్తున్నచో ఆవిధానములో ఉన్న ప్రమాదములు ఏమిటి? ధర్మశాస్త్రమును వెనుకకు నెట్టి కేవలం కృప ఉంటే చాలు అనే ధోరణిని మనము అలవర్చుకుంటున్నామా?
3. ఈ వారము యొక్క పాఠమును ఆధారము చేసుకొని బైబిలానుసారమైన విజయమును నీవు ఎట్లు వర్ణించెదవు? క్రైస్తవ విజయములో ఐహిక సంపదతో వర్ధిల్లుటకున్న స్థానము ఏమిటి?
4. మోషేను వెంబడించుటకు యెహోషువా ఏవిధముగా భావించియుంటాడు? అతడిని బలముగా నిలువబడుటకు దేవుడు చేసిన ఏ వాగ్దానము సహాయపడెను? (యెహోషువ 1:5 చూడుడి).

❖❖❖